# సీఎం కేసీఆర్‌తోనే సుపరిపాలన సాధ్యం

- సంక్షేమం, అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- చికెన్‌షాపు ఓనర్స్‌ను పార్టీలోకి ఆహ్వానించిన అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి
- పలు ప్రాంతాల్లో ముమ్మరంగా ప్రచారం



మల్కాజిగిరి చికెన్ షాపు ఓనర్స్ అసోసియేషన్ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 6 : ముఖ్యమంత్రి కేసీఆర్ సారే మనకు రక్ష అని .. ఆయనతోనే తెలంగాణకు బంగారు భవిష్యత్ ఉంటుందని బలంగా నమ్ముతూ..ఇతర పార్టీలనుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం వినాయక నగర్ డివిజన్‌లోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్కాజిగిరి చికెన్‌షాపు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డమీది రాజు, ఉపాధ్యక్షుడు విజయ్, జనరల్ సెక్రటరి అజయ్‌గౌడ్, అడ్వైజర్ రాజేశ్ , సంయుక్త కార్యదర్శి గోపాల్, సభ్యులు నరేశ్, సురేశ్, యాప్రాల్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చికెన్‌షాపు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ..రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సుపరిపాలన సాధ్యమని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ, మ్యానిఫెస్టో కరపత్రాలను అందిస్తూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు పదేండ్లలో దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేశారని తెలిపారు. సీఎం పాలనలో సాగు, తాగునీరు , కరెంటు వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారన్నారు. ప్రచారంలో ప్రజల వద్దకు వెళ్లినప్పుడు అభివృద్ధి, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉన్న అంశాలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్ రెడ్డి, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేశ్, బద్దం పరశురాం రెడ్డి, వెంకన్న, రాముయాదవ్ పాల్గొన్నారు. అలాగే.. గౌతంనగర్, నేరేడ్‌మెట్, వినాయకనగర్ డివిజన్‌లలో కార్పొరేటర్లు, నాయకులు ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.


గౌతంనగర్ డివిజన్, వీణాపాణి నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ , నాయకులు


నేరేడ్‌మెట్ డివిజన్‌లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మీన , నాయకులు


మల్కాజిగిరి సర్కిల్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, నాయకులు

## అభివృద్ధి బాటలో తెలంగాణ

### ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

### బీఆర్ఎస్ అభ్యర్థి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

మల్కాజిగిరి, నవంబర్ 6: ప్రజల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించడానికి కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారికి బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. ప్రజలకు సేవచేయకుండా స్వార్థంతో కాలయాపన చేసిన ఎమ్మెల్యేను ఇంటికి పంపాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిపనులతోపాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు పరుస్తుండటంతో వివిధ పార్టీల నుంచి నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం హర్షణీయమని, వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామని అన్నారు. ప్రజలను పట్టించుకోని పార్టీలకు ఓటు వేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, నాయకులు బద్దం పరశురాం రెడ్డి, హుడా రాముయాదవ్, గౌలికర్ రవీందర్, నాగకుమారి, విజయకుమారి, వైశాలి తదితరులు పాల్గొన్నారు.


ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, నాయకులు


మల్కాజిగిరి డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, తదితరులు


వినాయక్‌నగర్ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న సర్కిల్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి


వినాయకనగర్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి,తదితరులు


మాజీ కార్పొరేటర్ శ్రీదేవి హన్మంతరావును సన్మానిస్తున్న యాప్రాల్ ఇందిరానగర్ కాలనీ సభ్యులు

## బీఆర్ఎస్ గెలుపుకోసం పనిచేస్తాం

నేరేడ్‌మెట్, నవంబర్ 6 : మల్కాజిగిరి నియోజవకర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని మాజీ కార్పొరేటర్ కటికనేని శ్రీదేవి హన్మంతరావు అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చంద్రబాబునగర్ కాలనీ, రజకసంఘం, ఇందిరానగర్ సంక్షేమ సంఘాలు శ్రీదేవి హన్మంతరావు, జీకే హన్మంతరావులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్‌రావు, బాబురావు, శ్రీనివాస్, సూర్యారావు, సుదర్శన్‌రావు , తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారానికి అనూహ్య స్పందన


అల్వాల్ డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి


వెంకటాపురం డివిజన్‌లో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేస్తున్న అనిల్‌కిశోర్

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 6: ఇంటింటి ప్రచారానికి అనుహ్య స్పందన వస్తుందని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ డివిజన్‌లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, వెంటాపురం డివిజన్‌లో కార్పొరేటర్ సబితాకిశోర్‌లు అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్‌కిశోర్, చింతల శ్రీనివాస్ రెడ్డి, వీరమణి, హరి, రాజు, బాలయ్య, పులి, వెంకటేష్, నిర్మల, జామ, వీణ, మల్లేష్, ప్రభాకర్, మోసిన్, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

నేరేడ్‌మెట్, నవంబర్ 6 : నేరేడ్‌మెట్ డివిజన్, మధురానగర్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేశారు. సోమవారం నేరేడ్‌మెట్ చౌరస్తాలో ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి , కార్పొరేటర్ సమక్షంలో ఇతర పార్టీ నుంచి 50మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రావుల అంజయ్య, జీకే హన్మంతరావు, ఉపేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజేశ్, సుమన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


పలువురు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి